
# సావిత్రి పెళ్ళి

పి. రామప్రసాద్



పద్దెనిమిదేళ్ళ సావిత్రి కోతకొచ్చిన పంట లాగా కన్పిస్తుంది చూచేవాళ్ళకు మనిషి మగాడిలా వున్నా. వయసుతెచ్చిన సొగసులతో ఆకర్షణీయం గానే వుంటుంది చూడగానే ఆలనా, పాలనా లేక అడవిలో పెరిగిన పెద్ద రావిచెట్టులా వుంటుంది ఎత్తుకుతగ్గలావు నల్లనిరంగు చిన్నకళ్ళు, పెద్ద ముక్కు, నల్లని లావుపెదాలు ఆ మొఖంలో అంద మనేది ఎక్కడా పెట్టలేదు దేవుడు. పన్నెండేళ్ళు వచ్చేవరకూ బడికివెళ్ళి అయిదవక్లాసు పట్టా పుచ్చు కుంది సావిత్రి కాని ఫాషన్ పెరేడ్ పెడితే ఫస్టు ప్రైజ్ కొట్టేస్తుంది. జుట్టు కత్తిరించి నుదిటిమీద రింగులా పెడుతుంది. చెవులకు గాజులంతేసి రింగులు, తెల్లగా కోటింగ్ వేసిన ముఖాన అర గింజంత బొట్టు, తెలియనివాళ్ళు దసరాకు వేషం కట్టిన కొజ్జావాడేమో అనుకుంటారు పెద్ద మనిషి కాగానే 'అమ్మో' యిక ఆడపిల్లని బయటకు పంప కూడదని చదువు మాన్పించేసింది సీతమ్మగారు. ఒక్కగానొక్క కూతురు కావడంతో తల్లి ఏ పనీచేయ నిచ్చేదికాదు. ఏమీ తోచని సావిత్రి పెన్నీ సాహిత్యం డిటెక్టివ్ సాహిత్యం బాగా చదివి ఒంటపట్టించుకున్నది.

'ఒంటిపొర పైటలేమిటి' నిండుగా ఏమిటి వేసుకోమని మందలించే తల్లి అంటే కోపం సావిత్రికి. 'అస్తమానం వీధి వాకిట్లో' ఏంపని నీకు లోపలికి రా అని గద్దించే తల్లి అంటే అసహ్యం. ఏమి పట్టించుకోని తండ్రి అంటే ఒక విధమైన భయం. శారీరకంగా సావిత్రిని తల్లి నాలుగు గోడలమధ్య బంధించగల్గినా, సావిత్రి ఆలోచనలను అరికట్టలేకపోయింది తల్లి. వయసు పెరిగినకొద్దీ, సావిత్రి తనకు తెలిసిన విధంగా లోకాన్ని అర్థం చేసుకొన్నది. పద్దెనిమిదేళ్ళు వచ్చే వరకి ఆమె అభిప్రాయాలివి: మనిషి జీవించేది కష్టాలనుభవించటానికి కాదు. అందినంత అనుభ వించి ఆనందించటానికి నీతి న్యాయం, విగ్రహం అనే పదాలు పిరికివాళ్ళు సృష్టించినవి. వాటికి సావిత్రి దృష్టిలో విలువలేదు. కష్టపడి నీతిగా, నిజాయితీగా బ్రతుకుతున్న తండ్రి సావిత్రి దృష్టిలో అసమర్థుడు. కూతురి ప్రవర్తన గురించిన విషయాలు సీతమ్మ వినకపోలేదు. కానీ వాటిని భర్తదాకా పోనీయలేదు. కూతురికి ఎంత త్వరగా పెండ్లిచేస్తే అంత మంచిదనుకున్నది సీతమ్మ. "మావండీ అమ్మాయి ఎదిగి గుండెలమీద కూర్చున్నది ఇంకా దానికి పెళ్ళిచేయకుండా ఎన్నాళ్ళు అట్టిపెట్టుకుంటాం. ఇరుగు, పొరుగులతో వేగలేకపోతున్నానండీ. పిల్లకి పెళ్ళిచేయరా? అని ఒకటే గోల. మీకు పుణ్యం వుంటుంది, ఎక్కడైనా మంచి సంబంధాలుంటే చూడండి.' రామనాధంగారు చుట్టకాలుస్తూ భార్య చెప్పింగంతా సావధానంగా విన్నాడు. "హూ" నిట్టూరుస్తూ, భార్యకు సమా ధానం, చెప్పకుండా పైమీది కండువా వేసుకొని వీధిలోకి వెళ్ళిపోయాడు. నానా కష్టాలుపడి ఒక సంబంధం తెచ్చాడాయన. పెళ్ళికొడుకు ఏదో చిన్న వుద్యోగం చేస్తున్నాడు. అతనికి పెళ్ళికావలసిన యిద్దరు అక్కలు, చదువుకుంటున్న చిన్నచెల్లెలు వున్నారు. పెళ్ళికొడుకు తల్లిదండ్రులు కట్నంకింద నాలుగువేలన్నా రాబట్టాలని. ఆ డబ్బుతో పెద్దపిల్ల లిద్దరికీ పెళ్ళిచేయాలని వాళ్ళ వుద్దేశ్యం. కట్నం రేటువిన్న అయన హతాశుడై ఆ సంబంధం గురించి ఆలోచించటమే మానుకున్నాడు మరొక సంబంధం తీసుకువచ్చారు రామనాథంగారు. పెళ్ళి కొడుకు వీరభద్రం. ముగ్గురు బిడ్డలతండ్రి. భార్య పోవడంతో. పిల్లల సంరక్షణకోసం అనే వంకతో మళ్ళీ పెళ్ళికి తయారయ్యాడు. అతన్ని చూస్తూనే సావిత్రి గుండెల్లో పెద్ద బండరాయి పడింది. ఎలాగైనా యీ పెళ్ళి తప్పిపోతే బాగుండును, అనుకున్నది. వీరభద్రం కనీసం రెండువేలన్నా కట్నం కావాలన్నాడు. రామనాథం గారు యీ అవకాశాన్ని జారవిడుచుకో దలచలేదు. అంతా అయిపోయింది. అమ్మయ్యా అనుకొనే లోపలే వీరభద్రం పిల్ల తనకు నచ్చలేదని కబురు చేసాడు..." ఆవేశం చూసే అనుకున్నా ఇంకా నయం. ముందే తెలిసింది. లేకపోతే ఆ మిటారి నాతో కాపురం చేస్తుందా" అనుకున్నాడు. వార్త విన్న రామనాథంగారు హతాశుడైపోయాడు. ఆయనకు కల్గిన కోపం, ఆవేశం, అతని నేవరికీ మనేమునుగ్గ్రిందదాక్కున్నాయి. "ఛీ! ఏంలోకం ఏం మనుషులు. నీతి, న్యాయం, నిజాయితీ వున్న వాడెవడూ, సక్రమంగా బ్రతక లేడు. మనిషికి

# డ్రాకులా

## — రామ చంద్రమౌళి

ఆకాశం ఎర్రజీరతో కన్ను తెరచి
వెలుగు పుట్టించి చీకటిని తరుముతూంటే
హఠాత్తుగా ఎక్కడ నుండో నిశి శకలాలు
వ్యాపిస్తున్నాయి గగనమంతా
భాస్కరుడు ఖిన్నుడై పోయాడు ఓడిపోతూ
ఎందుకు ... అదిగో
దైవప్రార్థనా తత్పరుడు ఉషోదయం కాకముందే
ఒళ్ళంతా బూడిద పూసుకుని
పాతిక రూపాయలతో ప్రత్యేకార్చనలు సల్పి
వాటితో తాను చేసిన పాతిక వేల పాపాలను
ఎల్లించుకుంటూ
నిష్కృతికిగాను లంచం ఇచ్చుకుంటూ
మొగాన విషపు నవ్వును పులుముకుని
ఆలయ ప్రాంగణంలో నడుస్తున్న పెద్దమనిషి
రుజగ్రస్తుడైన బిచ్చగాడి
గుండెలను చీల్చే ఆక్రందనను విని
రాతిబొమ్మకు పాతిక సర్పించినవాడు
మనిషికి (దేవునికి) పైసకూడ ఇవ్వలేక
స్వార్థంతో రాయికి కోర్కె మొక్కులు మొక్కినవాడు
బయటికి రాగానే
విష ప్రవాహాల్ని నరనరాల్లో సృష్టించుకుని
అడిగిన చేతిపైననే అడుగు వేస్తూ నడచినప్పుడు
చిందిన రక్త చిట్లిపోయి దిశలనిండా చిమ్ముతూంటే
అసంఖ్యాకులైన పెద్దమనుషులు
సలుపుని జీర్ణించుకున్న రాక్షసులు
నిశి నిశారాన్ని దిగంతాల వరకూ విసురుతూంటే
"నిజం" అట్టడుగు పొరల్లో అణచబడుతూంటే
నిశి తిని పెంపుకున్న సూర్యుని అగ్నిరేఖలు
వెలుగుని పూర్తిగా స్పృశించలేక
చీకటిని చీల్చలేక ఓడిపోతున్నాయి ... ఎందుకంటే
కోరలు పెంచుకున్న ఈ డ్రాకుల్లాలు
ఇంతలై, ఇంతింతలై
సూర్యుడి రక్తాన్నే పీల్చేందుకు ఎదుగుతున్నాయి.

---

డబ్బేలోకం. కాకపోతే ప్రక్కింటి వెంకయ్యగారమ్మాయి తార రెండు నెలల గర్భవతి. పెండ్లి కాకుండానే గర్భం వచ్చిందని పొక్కిపోయింది. కాని వెంకయ్య ధనం అందరినోళ్ళూ మూసేసింది ఫలితంగా, పదివేలు పోసి వరుణ్ణి తేలిగాడు. మరి నేను యీ పదేళ్ళ సర్వీసులో ఒక్కలంచం పుచ్చుకోలేదు. ఒక్కకాని పనిచేయలేదు అదే తనకు తృప్తిని గర్వాన్ని కల్గిస్తుంది. నేను బ్రతికుండగా సావిత్రి పెళ్ళి చేయలేనేమోనని ఆ పితృ హృదయం తల్లడిల్లి పోయింది. కాని తాను ఏం చేయగలడు. అశక్తుడు. డబ్బుపోసి వరుణ్ణి కొనలేడు. సావిత్రిని ఒకయింటిదాన్ని చేయలేడు. ధారాపాతంగా కన్నీళ్ళు కారుతున్నాయి. మంచినీళ్ళ బిందెతో లోపలికి వస్తున్న సావిత్రికి కన్నీరు కారుస్తున్న తండ్రి కన్పించాడు.

'ఏమైంది నాన్నా! ఏమిటా కన్నీరు!" ఆదుర్దాగా ప్రశ్నించింది.

ఆయన చెప్పేలోపునే చేతిలోని ఉత్తరం లాక్కొని చదివింది సావిత్రి. "హమ్మయ్య' ఆ గొరిల్లాగాడిని పెండ్లి చేసుకొనే ఆపద తప్పిపోయింది. సావిత్రికి సంతోషంగానే వున్నది. సంగతి విన్న సీతమ్మగారు బావురు మంటూ కూర్చుండిపోయింది. సావిత్రికి చేతిమీద గడ్డలా లేచింది. అదే పోతుంది లెమ్మని అశ్రద్ధ చేసింది. కాని అది రోజు రోజుకూ పెరిగి పోతోంది. ఇహలాభంలేదని జనరల్ హాస్పటల్‌కు వెళ్ళింది అందరితో పాటు వరుసలో బెంచీమీద కూర్చుంది. తెల్లని కోట్లు వేసుకున్నా డాక్టర్లు,నర్సులు'మెడికల్ స్టూడెంట్స్‌తో అరవిచ్చిన మల్లెవనంలా కనిపిస్తున్నది ఆమెకు పిల్లల ఏడుపులుగాని రోగుల అరుపులుగాని వినిపింపటం లేదు మెడికల్ స్టూడెంట్స్ కాబోలు అబ్బాయిలు, అమ్మాయిలు, కలిసి తిరుగుతున్నారు'

ఇందాక వెళ్ళిన అబ్బాయి. అమ్మాయి మరీ అంత దగ్గరగా నడుస్తారే. ఒకవేళ భార్యాభర్తలేమో. వాళ్ళందరి ముఖాలు ఆనందంతో నిండి వున్నాయి. కష్టాలంటే ఏమిటో వాళ్ళకు తెలియదేమో. ఏమైనా కాని ఒకోర్కు చాలా వచ్చింది సావిత్రికి. అబ్బాయిలు అమ్మాయిలు హాయిగా తిరగొచ్చు. ప్రేమించుకునేందుకు అడ్డెవరూ చెప్పరు డాక్టర్ చదివిన అమ్మాయిలకైతే త్వరగా కట్నంలేకుండా పెళ్ళయిపోతుంది. పాపం, ఎంత డాక్టర్ చదివిన అమ్మాయైనా అబ్బాయిని వెట్టు ధనం పోసిగాని మొగుణ్ణి కొనుక్కోలేదు, అని సావిత్రికి తెలియదేమో. పైవిధంగా సాగుతున్నాయి సావిత్రి ఆలోచనలు. చీరెల రెపరెపలు చెప్పుల టకటకలతో యిహలోకంలోనికి వచ్చింది. ముగ్గురు అమ్మాయిలు చేతుల్లో తెల్లకోట్లు. స్టెతస్కోపులతో వయ్యారంగా వెళుతున్నారు. ముగ్గురిలోకి మధ్యనున్న అమ్మాయి యిట్టే సావిత్రిని ఆకర్షించింది అందుకుకారణం ఆమె అలంకరణ, ఆ అమ్మాయి వేసుకున్న బొట్టులాంటిది పెట్టించుకోవాలని, జాగ్రత్తగా గుర్తుపెట్టుకోడానికి ప్రయత్నిస్తుంది. ఇంతలో తను వరుస ప్రకారం డాక్టర్ దగ్గరకు వెళ్ళింది. అబ్బ యీ డాక్టరుగారెంత అందంగా వున్నారు. ఈయన్ని చేసుకున్నా అదిది ఎంత అదృష్టవంతురాలో ! తనకు అటువంటి అదృష్టం ఎన్ని జన్మలెత్తితే లభిస్తుంది. డాక్టరుగారు వేసిన ప్రశ్నలన్నింటికీ ఉత్సాహంగా నవ్వుతూ సమాధానాలిచ్చింది 'మళ్ళీ రేపు రావాలా డాక్టరుగారు!" "అక్కర్లేదు ' నిట్టూరుస్తూ ఆయన వ్రాసిచ్చిన చీటీ తీసుకుని బయటకు వచ్చింది సావిత్రి అక్కడ నుంచున్న వార్డు బోయ్‌ని 'డాక్టరుగారి పేరేమిటి" అడిగింది. 'శ్రీకాంత్‌గారు. పెద్ద డాక్టరుగారి అబ్బాయి. లక్ష రూపాయల కట్నంవుంటే మనువాడచ్చు హి హి హి' వెకిలిగా నవ్వాడు వాడు అనవసరంగా. వాడివైపు చురచురా చూసి కదిలిపోయింది. గేటు దగ్గర చాలా రద్దీగా వున్నది. ఆ రద్దీలో ఎవరో సావిత్రి భుజంమీద చేయి వేశారు. చురగ్గా వెనక్కు తిరిగి చూసింది. 70 ఏళ్ళ ముసలాయన ముసి ముసి నవ్వులు నవ్వుతున్నాడు. 'ఛీ ' ఏ ముఖం మాడ్చి మనసులో యీసడించు కొని కదిలిపోయింది. రాత్రిపూట తండ్రి డ్యూటీకి వెళ్ళిన సమయంలో యింటిబయట రౌడీ కుర్రాళ్ళ గోల ఎక్కువై పోయింది సావిత్రికి మరో రెండేళ్ళు గడిచాయి. సావిత్రికి యింకా పెళ్ళి కాలేదు కాని ఈ మధ్య కాలంలో కూతురికి పెళ్ళి కాలేదనే దిగులుతో సీతమ్మ చనిపోయింది. ఇప్పుడు సావిత్రిని అడ్డు పెట్టే ఒకే ఒక శక్తి నశించింది ఇప్పుడామె ఆడింది ఆటగా ప్రవర్తిస్తున్నది. తండ్రి డ్యూటీ నుండి వచ్చి భోంచేసి వెళ్ళి పోయేవాడు మరలా ఏ పదింటికో వచ్చేవాడు. సావిత్రి గురించి అతడు పట్టించు కోవటం మానేశాడు. ఒక రోజున పొద్దున్నే లేచిన సావిత్రి

[మిగతా 39 వ పేజీలో ]

వారి ఎత్తులకు పై ఎత్తులువేసి వారి నెదుర్కొంటున్నాము

అమ్మా ! నాకిప్పుడు మిమ్మల్నందర్నీ చూడాలని ఉంది పెళ్ళిచేసుకొమ్మని అమ్మ ఎప్పుడూ పోరు పెడుతుండేది. కాని అమ్మా నేను త్వరలోనే వచ్చేస్తాను అప్పుడు నువ్వు చూచిన సంబంధమే ఖాయంచెయ్యి, నన్ను గూర్చి మీరేమి దిగులు పడవద్దు. త్వరలోనే యుద్ధం పూర్తవుతుంది మన ఊరు అక్కడి స్నేహితులు, చిన్నప్పటి ఆటపాటలు అన్నీ ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయి అమ్మా నేను త్వరలోనే వచ్చేస్తాను వస్తానమ్మా వచ్చేస్తాను.

"ఎవరది ?

అంతవరకు ఉత్తరం వ్రాస్తున్న సుబేదార్ శేఖర్ అదిరిపడి లైటార్పి వేశాడు నైట్ డ్యూటీ ఆఫీసర్ బలదేవ్‌సింగ్ కోపంతో వచ్చాడక్కడికి

ఏం చేస్తున్నావ్ ? గంభీరంగా అడిగాడు

లె.. లెటర్ వ్రాస్తున్నాను సాబ్

టైమెంత ?

రెండున్నర కావస్తోంది సాబ్

ఈ టైమ్‌లో టెంట్స్‌లో లైట్లు వెలిగించ కూడదు.

అవును సాబ్.

మరి నువ్వు చేస్తున్న దేమిటి

సాబ్...సర్ది చెప్పబోయాడు సుబేదార్.

సరే ఏం వ్రాశావో చదువు

అంతవరకూ వ్రాసిన ఉత్తరం అంతా చదివాడు శేఖర్

సుబేదార్‌సాబ్ బాధ్యత కలిగిన ఆఫీసరు మీరు. ఐనా నిబంధనలకు వ్యతిరేకంగా ఈ టైమ్‌లో లైట్లు వెలిగించారు. దీనివల్ల జరిగేదేమిటో మీకు తెలుసు ఐనా మీరు ఇలా చేశారు, శిక్ష తెలుసా ? గంభీరంగా అడిగాడు బలదేవ్‌సింగ్.

సుబేదార్ మాట్లాడలేదు

సరే, నీ ఆఖరి కోరిక ఏమిటో తెలియజెయ్యవచ్చు

అదిరిపోయాడు సుబేదార్ శేఖర్.

ఆ ఉత్తరంలో చివరిగా రెండు వాక్యాలు వ్రాయి అంటూ ఇలా చెప్పాడు బలదేవ్‌సింగ్.

బాధ్యతకలిగిన ఆఫీసర్నైయుండి అర్ధరాత్రి ఈ ఉత్తరం వ్రాస్తూండగా చూచిన ఓ ఆఫీసర్ నన్ను పిస్టల్‌తో పేల్చివేశాడు.'

లెటర్ చేతికి తీసుకున్నాడు బలదేవ్‌సింగ్.

అమ్మ, నాన్న, అన్నయ్య చెల్లి తన ఊరి మిత్రులు అందరూ గుర్తువచ్చారు సుబేదార్ శేఖర్‌కి

కళ్ళు మూసుకున్నాడు శేఖర్.

పిస్టల్ ఢమ్‌మని పేలింది.

★

# సావిత్రి పెళ్ళి

[34 వ పేజీ తరువాయి]

పెరటి చీడీల మీద కూర్చుని విరిసిన గులాబీని చూస్తోంది. గులాబీ రేకులపై మంచు బిందువులు అందంగా మెరుస్తున్నాయి టంగు మని చప్పుడు చేస్తూ చీడీం మీద చిన్న గులకరాయి పడింది. తలెత్తి చూస్తే ఎదుటి మేడ మీద అద్దెకుంటున్న కాలేజీ అబ్బాయి కన్పించాడు. "ఎంత ధైర్యం !? అనుకొన్నది

ఈ అబ్బాయిని ప్రేమిస్తే సినిమాలలోలాగా తన ప్రేమ ఫలిస్తే, అతనే తనను చేసుకుంటాడు మొన్న సినిమాలో రేపవళ్ళు అమ్ముకొనేపిల్లని లక్షాధికారి చేసుకోలేదూ అంతకంటే తీసిపోయానా నేను ఇలా ఆలోచించు గాని, ఇంకా తనవైపే చూస్తున్న ఆ అబ్బాయివైపు చిరునవ్వు విసిరింది. ఫలితంగా మరునాటి మధ్యాహ్నం తండ్రి యింట్లో లేనిసమయంలో గాఢంగా నిద్రపోతున్న సావిత్రికి మధురానుభూతి కలిగింది మెల్లగా కళ్ళువిప్పితే ఎదురుగా ఆ అబ్బాయి బలంగా అతనిచుట్టూ చేతులు పెనవేసింది అతని పొగసిరి ఆమెనోడించింది. ఆమె అంగాంగాన్ని పులకింపచేసింది. అతడు ఆనందంగా ఆయాస పడిపోగాడు. ఆమె నిస్సహాయంగా ఆనందిస్తూ కళ్ళు మూసుకున్నది. ఆవేశం, ఉద్రేకం ఒకరినుండి ఒకరికి ఏదోవింత అనుభూతి. "సావిత్రీ ?" పిడుగులాంటి పిలుపుతో వాళ్ళిద్దరి మైకం వీడింది. ఎదురుగా బద్ధలైన అగ్నిపర్వతంలా బుసలుకొడుతున్న తండ్రి అతడు ఒక్క దూకుడాకి పారిపోయాడు. నడుముకున్న బెల్టు ఊడదీసి తాటవూడేలా, దెబ్బలు పడుతున్నది. కళ మానవశరీరం మీద అనే విచక్షణలేకుండా బాదాడు. కొట్టిన దెబ్బలవల్ల సావిత్రి స్పృహ లేకుండా పడిపోయింది. కోపంగా తండ్రి బయటకు వెళ్ళిపోయాడు గుంపుగా చేరిన యిరుగు పొరుగులు క్షణంలో ఏం జరిగిందో గ్రహించ గల్గారు. సావిత్రికి తెలివివచ్చేటప్పటికి సన్నగా చీకట్లు ముసురుకుంటున్నాయి. ఆ దెబ్బతో సావిత్రి పదిరోజులు మంచమెక్కింది. ఈ గొడవలో ఆ అబ్బాయిగది ఖాళీచేసి వెళ్ళిపోయాడు. కాలకన్య తననెవరో తరుముతున్నట్లు పరిగెడుతోంది సావిత్రి కిప్పుడు పాతికేండ్లు సావిత్రికింకా పెళ్ళికాలేదు. తండ్రి ఆమెకు సంబంధాలుచూస్తూనే వున్నాడు. కాని సావిత్రికింకా పెళ్ళికాలేదు. కట్నం నచ్చితే పిల్ల నచ్చకపోవడం రెండూ నచ్చితే సావిత్రి గురించి పుకార్లు వాళ్ళకు చేరడం అంతటితో వాళ్ళు నానాగోలా చేసిపోవటం, వీటితో రామనాథం గారి ప్రాణం విసిగిపోయింది. ఆయన ఏ ప్రయత్నమూ చేయకుండా వూరకున్నాడు. ఆ రోజు సావిత్రి బజారువెళ్ళి వస్తున్నది పదిమంది రౌడీలు వెంటబడ్డారు 'చింతచెట్టు చిగురు చూడు. చిన్నదాని సొగసుచూడు' ఈ సిలక నెయ్యి పట్టుకోరా. చూస్తే బజారుదానిలాగే వుంది " ఒకడుధైర్యంచేసి ఆమెచెయ్యి పట్టుకొన్నాడు.

"వదులు వదులు భయంతో కేకలు వేస్తోంది సావిత్రి ఆ వీధిలో కాపురం వుంటున్న కనకమ్మ గబగబా వచ్చి" చెయ్యివదలరా రంగా ! పాపం ఆ పిల్లనట్లా బెదరగొట్టడాక. 'నీ దయ కనకమ్మత్తా' సావిత్రివైపు గుటకలు మింగుతూ చూస్తున్నాడు. "పోరా" సన్నాసి ! రేపురాత్రికిరా". ఇదంతా సావిత్రికి అర్థంకాలేదు. మెల్లగా నడిచిపోతోంది.

"ఆగమ్మా ! పిల్లా ! ఏప్పూడు వుంది ? మంచి పుష్టిగల పిల్లవి". అన్నది సావిత్రి జబ్బ పట్టుకు చూస్తూ. "రామనాథంగారమ్మాయిని." "ఆహా" అన్నది కనకమ్మ తెలిసినట్లు, "చూడు తల్లీ! వయసులో వున్న పిల్లవు. నీకింకా పెళ్ళెందుకు కాలేదు" అన్నది ఆమెచేతిని సున్నితంగా నిమురుతూ కనకమ్మ పెట్టిన టిఫెన్ తింటున్న సావిత్రికి మమతతో నిండిన ఆమె పలుకులు అమృతపు చినుకుల్లా అనిపించాయి. తినడం ఆపి సావిత్రి మెల్లగా ఏడుస్తూ, వెక్కిళ్ళమధ్య తన కథంతా ఆమెకు వినిపించింది. "అయ్యో ఎంత చిక్కులో వున్నావే తల్లీ! ఏం చేస్తాం అమ్మా ఆ కళ్యాణ ఘడియకోసం ఎదురుచూడు తల్లీ" అన్నది లాలనగా, లేని సానుభూతి ఒలికబోస్తూ "అప్పుడప్పుడు వస్తూవుండు సావిత్రి, ఇంద యీ మల్లె దండ నేను ఎరిశాను" అంటూ సావిత్రి జడలో తురిమింది. "వస్తానండీ' అంటూ ఉత్సాహంగా వెళ్ళిపోయింది సావిత్రి ఇంతవరకూ సావిత్రిని ఏవగించుకున్నవాళ్ళేగాని, ఎవరూ ఆమెతో అంత ఆప్యాయంగా మాట్లాడినవారులేరు, ఒకే వయసు వాళ్ళయిన సీత, పార్వతి, లలిత సావిత్రితో మాట్లాడరు సావిత్రి తల్లికూడా ఆమెనెప్పుడూ అంత ఆదరంగా పలకరించలేదు. సుడిగుండంలో చిక్కుకున్న వాళ్ళకు గడ్డిపోచ పెద్ద ఆధారంగా కన్పించినట్లుంది సావిత్రికి కనకమ్మతో పరిచయం. మర్నాటి సాయంత్రం కనకమ్మ యింటికి వెళ్ళింది సావిత్రి. ఆమెను చూస్తూనే కనకమ్మ ఉప్పొంగి పోయింది. 'నా తల్లీ ! వచ్చావా ! రా అమ్మా రా ! రావేమో అని మహా గాబరా పడుతున్నాను' తను రాకపోతే ఆమె ఎందుకు గాబరా పడుతుందో సావిత్రికి అర్థంకాలేదు. ఆమెకు కాఫీ యిచ్చి త్రాగమని చెప్పి బారెడు మల్లెల దండ తలలో పెట్టి, 'సావిత్రీ నీవా గదిలో కూర్చో. నేను యిప్పుడే వస్తాను" అని కనకమ్మ వెళ్ళి పోయింది. గదిలో మంచంమీద కూర్చుని ఆలోచించుకుంటున్న సావిత్రికి నవ్వుతూ భుజంమీద చెయ్యి వేస్తున్న రంగా కన్పించాడు అతన్ని చూచిన సావిత్రికి కనకమ్మ ఎటువంటిదో, తను ఎటువంటి వూబిలో దిగబడిందో తెలిసింది ముప్పయి సంవత్సరాలు నిండుతున్న తనను, అందులో అపవాదుల పాలైన తనను, ఎవరూ చేసుకోరు. ఆ క్షణంలో ఆమె పాపపుణ్యాలను, నీతి నియమాలను విస్మరించింది. తొందర పెడుతున్న కోరిక వాంఛలను అరికట్ట లేకపోయింది. రంగాకు లొంగి పోయింది. ఇంటికి వెళ్ళేటప్పుడు సావిత్రి చేతిలో రెండురూపాయలు పెట్టింది కనకమ్మ ఇలా సావిత్రి ఒక మురికి కూపంలో కూరుకు పోయింది. ప్రయత్నించినా ఆమె యిక పైకి రాలేదు ఆరోజునుంచి ప్రశాంతంగా సాగిపోతోంది కనకమ్మ వ్యాపారం.

# విశేషాలు సశేషాలు

—కొడిమెల శ్రీరామమూర్తి

## రా బ ట్ !

కలూగాలో గ్రిషిన్ అనే యువకుడున్నాడు. అతను రాబట్ అనే మరమనిషిని రూపొందించాడు. అతనితల్లి కి కొంతకాలం క్రిందట సుస్తీ చేసింది. గ్రిషిన్ ఆఫీసుకు వెళ్ళినప్పుడు ఆమె ఒంటరిగా ఉండవలసి వస్తుంది. తనంతట తాను లేచిమందు కూడా వేసుకోలేదు ఆమె. ఆమెకు సహాయంగా ఉండడం కోసం గ్రిషిన్ మరమనిషిని తయారు చేశాడు. ఆ రాబట్‌లో 10వేల విడిభాగాలుంటాయి. చిన్నకొద్ది ఎలక్ట్రిక్ మోటార్లు, 100 లైనులుగల కేబుల్ లాన్లు, 20 స్పర్శ యంత్రాలు. 6 టేప్ రికార్డర్లు - పనులు చేసే యంత్రాలను కలుపబడ్డాయి. ఈ రాబట్ ఉదయమే యజమానిని నిద్ర లేపుతుంది. ఆరోజు చెయ్యాల్సిన పనులను యజమానికి గుర్తుచేస్తుంది. ఇంట్లో యజమాని లేనప్పుడు ఫోన్ వస్తే రిసీవ్ చేసుకొని - యజమాని లేరని, ఆయనకేమైనా వర్తమానంచెప్తే తను చెప్తానంటుంది ఇంటికి లోపలా బయటా ఉన్న స్విచ్‌లను వెయ్యడం, తియ్యడం చేస్తుంది గది కిటికీలు తెరుస్తుంది, ఫాన్లువేస్తుంది. ఇంట్లో ఎక్కడైనా కొత్తమంట కనిపించగానే ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేస్తుంది. గ్రిషిన్ - ప్రస్తుతం ఈ రాబట్‌కు ధ్వని సంకేతాలను గుర్తించడం నేర్పుతున్నాడు. మాస్కోలో 1971 సం॥ రంలో జరిగిన ఆర్థిక ప్రదర్శనలో రాబట్‌కు మొదటి బహుమతి లభించింది ఈ రాబట్ మనదేశం ఎప్పుడొస్తుందోగదా

## 5 లక్షల డాలరు

ఏభైవేల డాలర్లు అంటారా, దోపిడీ నాసరు న్యూయార్క్‌లో ఉన్న ఒక బ్రహ్మాండమైన హోటల్ ముందు తెల్లవారు ఝామున ఒక అందాల కారు ఆగింది, అందులో నుండి అయిదుగురు ఖరీదైన మనుషులు దిగారు. ఆ హోటల్ పేరు పియరీ 62 అంతస్తులు (మెడలు నొప్పి పెడుతున్నాయి కదూ పైకెత్తి చూడటానికి) అటువంటి హోటల్లోకి ఆ అయిదుగురు ఆగంతకులూ తమ లగేజీతో ప్రవేశించారు. హోటల్ గార్డుతో తమకు రిజర్వేషను



ఉన్నవన్నారు గార్డు నిజమేననుకుని వాళ్ళను లోనికి రానిచ్చాడు, వెంటనే వాళ్ళు గార్డుకు బేడీలు వేసేశారు, ఆ తర్వాత హోటల్ సిబ్బందిలోని కొందరికీ,హోటల్లో దిగినవారికి కొందరికీ సంకెళ్ళు వేసేశారు. అలా వాళ్ళచేత సంకెళ్ళు తగిలించుకున్న వాళ్ళు 19 మంది. ఈ 19 మంది నోళ్ళకు జిగురుతో ఉన్న టేపులను అంటించేశారు. వాళ్ళు 'కుయ్, కయ్' మనకుండా. ఆ హోటల్లో మొత్తం 200 ఇనపపెట్టెలున్నాయి, ఎందుకనో ఆ దొంగలు ఎంతో ఉదారంగా 50 ఇనపపెట్టెలను మాత్రమే తెరిచారు. గంటన్నరలో 36 లక్షల రూపాయలు (5 లక్షల డాలర్లు) దోచేసుకుని 'టింగురంగా' అంటూ వెళ్ళిపోయారు. మనతవహించిన ఆ దొంగలు దోచుకున్నడబ్బు. నాలుగింటున్న 73 లక్షలు డాలర్లు ఉండినా ఉండవచ్చని హోటల్‌వారు అన్నారు. ఇదంతా 'సెవెన్ టైమ్స్ సెవెన్', 'సెవెన్ గోల్డెన్‌మెన్' వంటి 'క్రైం' పిక్చర్ల మహిమ. ఎంతకష్టమైన దొంగతనమైనా ఎలాచెయ్యాలి ఎలా పట్టుబడకుండా ఉండాలి. ఇటువంటి పాఠాలు ఇటువంటి సినిమాలనుచూసి నేర్చుకుని దొంగతనాలు ఎందుకుచెయ్యరు. మనస్సును కలుషితంచేసే 'క్రైం' పిక్చర్లను నిషేధించాలని ప్రభుత్వానికి ఎందుకుతోచదో. హోటల్లో జరిగిన దొంగతనాన్ని 'ఓనండాప్ హవర్' పేరుతో ఎవరైనా ఫిలిమ్‌గా తీస్తే ప్రభుత్వం ఎంకరేజ్ చేసినా చేస్తుంది ఏమంటారు.

## వినోదంగా మారిన విషాదం

చనిపోయాడనుకున్న మనిషి తిరిగివచ్చి - కళ్ళ ముందు నిలబడితే ఎవరికైనా చిత్రంగా ఉంటుంది. అంతకుమించి సంతోషంగా ఉంటుంది. ధార్వార్ వాస్తవ్యుడైన శ్రీ హనుమంతలాడ్‌కు అదే జరిగింది. ఆయన కొడుకు లాన్స్‌నాయక్ యుద్ధంలో పాల్గొన్నాడు. అతను యుద్ధంలో చనిపోయాడని, యుద్ధ కార్యాలయం నుంచి ఒక సమాచారం హనుమంతలాడ్‌కు అందింది. కొడుకు ఆత్మశాంతి కొరకు తండ్రి పదవరోజున జరగవలసిఉన్న ఏర్పాట్లను పూర్తి చేయించాడు. అదే సమయంలో యుద్ధ కార్యాలయంనుంచి - లోగడ వచ్చిన సమాచారం సరైనదికాదని, లాన్స్ నాయక బ్రతికే ఉన్నాడని మరొక సమాచారం వచ్చింది. అదిచూసి ఆ ఊరిలోని ప్రజలు సంతాప దినాలను సంతోష దినాలుగా మార్చుకున్నారు. హనుమంతలాడ్‌ను ఎంతగానో అభినందించారు.

## మాటలొచ్చిన పుస్తకం

పుస్తకం మాట్లాడడం తమాషాగా ఉంటుంది కదూ. 'బ్రెయిలీ' విధానం చాలా కష్టమైంది. ఆ పద్ధతివల్ల అంధులు ఎంతైనా కష్టపడుతుంటారు తమ ముందున్నది చదవడానికి. ఇప్పుడు యుగోస్లావియాలోని శాస్త్రవేత్తలు అంధులపాలిట వరప్రసాదంగా మాటలునేర్చిన పుస్తకాన్ని రూపొందించారు. సినిమాఫిల్మ్‌లోకి శబ్దాన్ని ఏ విధంగా ఎక్కిస్తారో, అదేవిధంగా ఆ పుస్తకంలోని గీతలకి శబ్దాన్ని ఎక్కిస్తారు. పుస్తకంలోని రేఖల పరిణామాన్నిబట్టి శబ్దం పరిమాణం ఉంటుంది. పుస్తకంపై మనం మామూలుగావాడే పెన్‌వంటి ఒకసాధనం అమర్చిఉంటుంది. దాన్ని కొద్దిగా కదిలిస్తేచాలు - పుస్తకంలోని రేఖలు - ఫొటో ఎలక్ట్రానిక్ - డిటెక్టర్‌లోకి ట్రాన్స్మిట్ అవుతాయి. అటుపై అవి శబ్దాలుగా వెలువడతాయి పెద్ద పెద్ద రచయితలు వ్రాసిన గ్రంథాలనుకూడా ఈ మాట్లాడే పుస్తకాలుగా మార్చవచ్చునట. శుభమ్.

హఠాత్తుగా చుట్టుముట్టారు పోలీసు వారు.

"కమాన్ 203 101. ఒక్కళ్ళని కూడా వదిలిపెట్టొద్దు. క్విక్." ఆ ఉరుములకు స్వర్గలోకాల్లో విహరించుతున్న జంటలు యిహలోకానికి వచ్చాయి ఎవరికి వారే పారి పోవాలని ప్రయత్నం. వీలుపడలేదు అందరూ పట్టుబడ్డారు. ఇన్‌స్పెక్టర్‌గారి ప్లాను ప్రకారం పట్టుబడ్డ ఆడ మగలకు గుండు చేయించి లారీపై జంటలుగా వూరేగిస్తారు. అందరినీ లాక్కొచ్చి ఇనస్పెక్టర్‌గారి ముందు నిలబెట్టారు వాళ్ళల్లో అర్ధనగ్నంగా తలవంచుకొని నిల్చొన్న కూతురిని చూస్తూనే కానిస్టేబుల్ రామనాధం కంపించి పోయాడు. ప్రపంచం గిర్రున తిరుగుతున్నట్లనిపించింది. మనిషి నిలువెల్లా కంపించిపోయాడు. తను చేస్తున్న పనేమిటో గ్రహించేలోపున తుపాకి గుండు జాకెట్ లేని సావిత్రి గుండెలను, దూసుకు పోయింది.

★